నవభూమి
జిల్లా అనుబంధం
28 డిసెంబర్,2024 శనివారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in

## విద్యుత్ చార్జీలపై
# వైసీపీ నిరసన

◆ కరెంటు బిల్లులు పట్టుకున్న షాక్: వైసీపీ ఇన్ఛార్జి బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు,డిసెంబర్ 27 (నవభూమి):** కరెంటు చార్జీల పెంపుపై ఎమ్మిగనూరు పట్టణంలో వైసీపీ ఇన్చార్జి బుట్టా రేణుక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, నిర్వహించారు.ఎమ్మిగనూరు విద్యుత్ శాఖ డిఈ,ఏడి,ఏఈ వినతి పత్రం అందజేత ప్రజలపై కరెంటు చార్జీల భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఎమ్మిగనూరు పట్టణంలో వైసీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించరు. వైయస్ఆర్ కూడలి నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు జరిగిన ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజలు మద్దతు తో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి డిఈ,ఏడి,ఏఈ లకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమానికి నాయకత్వం వహించిన శ్రీమతి బుట్టా రేణుక, మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు.కూటమి ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆమె విమర్శించారు.ఎస్సీ, ఎస్టీ కుటుంబాల పట్ల అన్యాయం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తొలగించబడడంతో వలన, వారికి తీవ్ర ఆర్థిక భారం ఏర్పడిందని చెప్పారు.వ్యవసాయ రంగానికి సహాయం లేకపోవడం: రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే వీటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కరెంటు చార్జీల పెంపును రద్దు చేయాలి: ప్రభుత్వం ప్రజల భవిష్యత్తు దృష్ట్యా ఈ పెంపును తక్షణమే నిలిపివేయాలి.ట్రూ అప్ చార్జీల భారం వెనక్కి తీసుకోవాలి: రూ.15,485 కోట్ల చార్జీల భారాన్ని ప్రజలపై మోపడం అన్యాయం.ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు పునరుద్ధరించాలి: ఇది వారి ఆర్థిక స్థిరత్వానికి అనివార్యం.వ్యవసాయ పంపు సెట్ల కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలి: రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలి.ఈ ర్యాలీకి సామాన్య ప్రజల నుంచి విస్తృత మద్దతు లభించింది. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ నిరసన వ్యక్తం చేశారు. బిల్లుల పెంపుతో బాధపడుతున్న కుటుంబాలు తమ ఆందోళనను ప్రభుత్వానికి వినిపించేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా మారింది.ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు, వారి సమస్యలకు న్యాయం చేయడంలో వైయస్ఆర్ సిపి ఎల్లప్పుడూ ముందుంటుందని బుట్టా రేణుక స్పష్టంచేశారు.ఈకార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు వై రుద్ర గౌడ్ ,ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి.ఆర్ బసిరెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి కాంత్ రెడ్డి,మాజీ,నందవరం మండల కన్వీనర్ శివ రెడ్డి గౌడ్ ,మాజీ ఎల్.ఎల్.డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి , నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వీరుపాక్షి రెడ్డి ,గొనెగండ్ల మండల నాయకులు బందేనవాజ్ ,వైస్ చైర్మెన్ డి నజీర్ అహమ్మద్ ,కామర్తి నాగేషప్ప,చేనేత జిల్లా అధ్యక్షులు యం.కే శివ ప్రసాద్,సమాచారం హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి,పట్టణ అధికారా ప్రతినిధి సునీల్ కుమార్ ,మాజీ ఎంపిపి కృష్ణ రెడ్డి ,కోటేకల్ లక్ష్మన్న,దొరబాబు,మన్సూర్,స్థాయి అనుబంధ విభాగాలసభ్యులు,ఎంపీపీలు,జెట్పిటీసీలు,ఎంపిటీసీలు,సర్పంచులు,అధికార ప్రతినిదులు,కో అప్షన్ మెంబర్లు,కౌన్సిలర్లు,ఇంచార్జులు,సచివాలయ,కన్వీనర్లు,గృహసారదులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.




## దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు
# ఘననివాళి



**దెందులూరు డిసెంబర్ 27 నవభూమి** భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ (92) అస్తమయం ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ మృతి చెందడం చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత. రాజకీయ చాణక్యుడిగా పేరుపొందిన దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం మండూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆలపాటి నరసింహామూర్తి మాట్లాడుతూ 1932 సెప్టెంబర్ 26న అవిభక్త భారత్‌లోని పంజాబ్ రాష్ట్రం లో జన్మించిన మన్మోహన్ సింగ్.. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా సేవలు అందించిన మన్మోహన్.. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో



మన్మోహన్ ఒకరు.. 1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా సేవలు.. ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్‌కు పేరు.. 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు.. ఐదు సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన మన్మోహన్ సింగ్ అటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమానికి సైతం పనిచేశారని మంచి ప్రధానిగా పేరు తెచ్చుకున్నారని ఆలపాటి నరసింహా మూర్తి అన్నారు

# విద్యుత్ షాక్‌కు పోటెత్తిన జనం



# కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరు పొందిన దెందులూరు మండలం




**దెందులూరు డిసెంబర్ 27 నవభూమి** గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి  ఆలయ అభివృద్ధికొరకు క్రీ.శే.పూజారి రామారావు కుమారుడు క్రీ.శే.పూజారి సత్యనారాయణ (అబ్బాస్) భార్య పూజారి సీతామహాలక్ష్మి అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు 1,01,116 అక్షరాల ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళంగా ఇచ్చి ఉన్నారు వారికి వారి కుటుంబానికి ఆలయ కమిటీ తరపున గాలాయగూడెం గ్రామం కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు జిల్లాలోనే కోరిన కోరికలు తీర్చే కలపాలిగా సంతాన లక్ష్మి గారి పేరు పొందిన గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లికి పలువు  ఆలయ కమిటీ సభ్యులకు విరాళాలను అందజేశారు.గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి ఆలయ అభివృద్ధికొరకు క్రీ.శే.పూజారి రామారావు  కుమారుడు క్రీ.శే.పూజారి సత్యనారాయణ (అబ్బాస్)గారు భార్య పూజారి సీతామహాలక్ష్మి  అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు 1,01,116 అక్షరాల ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళంగా ఇచ్చి ఉన్నారు వారికి వారి కుటుంబానికి ఆలయ కమిటీ తరపున గాలాయగూడెం గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# ఘనంగా సోమవరపుపాడు పేరడైజ్  హొటల్ అధినేత టిడిపి సీనియర్ నాయకులు మాగంటి గిరిధర్ జన్మదిన వేడుకలు




**దెందులూరు డిసెంబర్ 27 నవభూమి** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత. దెందులూరు మండలం సోమవరపు పాడు గ్రామ ప్రముఖులు. సోమవరపాడు తంగెళ్లమూడి పరిధిలోని ప్యారడైజ్ హొటల్ అధినేత మాగంటి గిరిధర్ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాగంటి గిరిధర్ ను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తో పాటు పలువురు మాగంటి గిరిధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# విద్యుత్ షాక్‌కు పోటెత్తిన జనం

- కరెంటు చార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి
- అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి..
- భారీ ర్యాలీతో నిరసన తరలివచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులు
- ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం



**అనంతపురం బ్యూరో డిసెంబర్ 27 నవభూమి** విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ఇప్పుడు అడ్డగోలుగా ప్రజలమీద భారం మోపిన కూటమి ప్రభుత్వం తీరును నిరసిస్తూ అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.శింగనమల మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం దగ్గర నుంచి కరెంట్ ఆఫీస్ వరకు నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంద సంఘాల నేతలతో కలసి ఆలూరు సాంబ శివారెడ్డి కరెంటు చార్జీల పెంపును ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేయని హామీలపై నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తంచేశారు.ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారం చేపట్టి కరెంటు చార్జీల పెంపుతో ప్రజలకు మోసం చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వం తక్షణమే గృహ వినియోగదారులపై మోపిన కరెంటు చార్జీల బాదుడు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా చార్జీల పెంపుని రద్దు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ కొనసాగించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరెంటు చార్జీల పెంపును ఉపసంహరించుకునే వరకు వైఎస్ఆర్సిపి పోరాటం ఆగదని తెలిపారు.ఆనాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు జగనన్న పై అనేక తప్పుడు ప్రచారాలు చేశారన్నారు. మోసపూరిత హామీలతో అధికారాన్ని చేపట్టి ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకుండా చుక్కలుచూపుతున్నారన్నారు. జగనన్న అధికారంలో ఉన్న రోజుల్లో ఏదో రూపంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఎలాంటి పథకాలు లేకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.సమన్వయకర్త వీరాంజనేయులు



మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అధికారం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని కరెంటు చార్జీలు వెంటనే వెనక్కి తీసుకొని ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.అనంతరం ర్యాలీగా వెళ్లి విద్యుత్ ఏ.ఈ విజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు చార్జీలు పెంపుపై వైసీపీ నిరసన ప్రదర్శన

- నిరసన ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు మేరుగు, మాజీ ఎమ్మెల్యే కోన

**బాపట్ల –నవభమి :** విద్యత్ చార్జీలు పెంపును నిరసిస్తూ వైసీపీ పిలుపుతో బాపట్లలో నిరసన ప్రదర్శన జరిగింది. వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పట్టణంలోని రథంబజార్ పార్టీ కార్యాలయం నుంచి కొత్తపాలెం రోడ్డులో ఉన్న విద్యుత్తు జిల్లా కార్యక్రమం వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. విద్యుత్ చార్జీలు పెంపు పేదోడిపై పెనుభారం మోపిందంటూ ప్లాకార్డులు ప్రదర్శన సాగింది. ప్రదర్శనలో పార్టీ నాయకులతోపాటు ప్రజలు కూడా భారీగా పాల్గొన్నారు.విద్యుత్ కార్యాలయం వద్ద మాజీ డెప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నాయకత్వంలో కూర్చొని నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరునెలలకే ప్రజలపై పన్నులభారం మోపిందన్నారు.విద్యుత్ చార్జీలు పెంపుదలతో రాష్ట్ర ప్రజలపై రూ.15వేల కోట్లు భారం మోపిందన్నారు. ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇచ్చే పథకాన్ని కూడా అటక ఎక్కించేందుకు చూస్తున్నారని దుయ్యబట్టారు.సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను నమ్మించి అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయటం సాధ్యం కాదని పేర్కొనటం విడ్డూరంగా ఉందన్నారు.గ్యాస్ సిలెండర్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం సిలెండర్లు తీసుకున్న తరువాత నగదు చేస్తామని మోసం చేశారని గుర్తు చేశారు.అధికారంలోకి వస్తే నీకు పదివేలు, నీకు రూ.15 వేలు అంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబు వాటిని అమలు చేయటం సాధ్యం కాదని చేతులెత్తేసి ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.ఒక పక్కన సంక్షేమం లేకపోగా మరోవైపు ధరల భారం మోపి ప్రజల నడ్డివిరుస్తున్నారు.వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో అన్నివర్గాల ప్రజలను ఆదుకున్నారని కోన చెప్పారు.అమ్మ ఒడి పథకంలో ప్రతి ఏడాది తల్లులు ఖాతాకు నగదు వేయగా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదన్నారు.పిల్లలకు ఫీజులు చెల్లించలేదని పాఠశాల యజమాన్యం హాల్ టిక్కెట్లు కూడా ఇవ్వకుండా ఇబ్బందులుపడుతున్నారని చెప్పారు.ఒక పక్కన వ్యాపారాలు లేక వ్యాపారస్తులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రైతులకు మద్దతు ధర ప్రకటించటంలో కూడా




ప్రభుత్వం ఘోరంగా విఫలంచెందని చెప్పారు.ఈక్రాప్ బుకింగ్ జోలికే వెళ్ళకుండా ఉన్న ప్రభుత్వం ఇప్పుడు ఈ క్రాప్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయలేమని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చినప్పుడు చంద్రబాబునాయుడు ప్రభుత్వం రూ.100కోట్ల నిల్వ ఉంచితే వైఎస్సార్సీపీ రూ.ఏడువేల కోట్లు మిగులు ఉంచిందన్నారు. సంక్షేమం అమలు చేసి మరో శ్రీలంక దేశంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేసిన చంద్రబాబు నేడు ఆరునెలలకే రూ.65 వేల కోట్లు ఏవిధంగా అప్పులు చేశారో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రం,కేంద్రం కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికి నిధులు తీసుకురావటంలో ఘోరంగా విఫలం చెందన్నారని దుయ్యబట్టారు.చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఆరునెలలో రాష్ట్రవ్యాప్తతంగా పెన్షన్లు తగ్గింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కోన హెచ్చరించారు. ఈ నిరసనలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు,వైఎస్సార్సీపీ నాయకులు కోకి రాఘవరెడ్డి,ఉయ్యూరు లీలాశ్రీనివాసరెడ్డి, వడ్డిముక్కల డేవిడ్, కొక్కిలిగడ్డ చెంచయ్య,చింతల రాజశేఖర్,దొంతిపోయిన సీతారామిరెడ్డి,ఏడుకొండలరెడ్డి, ఆశ్వనీరెడ్డి,గొర్రుముచ్చు పుష్పరాజ్యం,వేల్పుల మీరాభి, చల్లా రామయ్య,మండే విజయ్‌కుమార్,షేక్.సయ్యద్‌పీర్, జోగి రాజా,చిక్కాల సాగర్, మార్పు బెనర్జీ, శాయిల మురళి,చిన్నపోతుల హరిబాబు,గంగిశెట్టి రత్తయ్య,మోర్ల సముద్రాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వన్‌మెన్ కమిషన్‌కు మాదిగ ఉద్యోగుల సమైక్య ప్రధాన కార్యదర్శి యువరాజు వినతిపత్రం




**దెందులూరు. డిసెంబర్ 27 నవభూమి** ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వ నియమించిన వన్ మెన్ కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా కు శుక్రవారం ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కామాంద్రు యువరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. యువరాజు విలేకరులతో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 37 సంవత్సరాలఉద్యమం ఫలితంగా సుప్రీంకోర్టు తీర్పు ద్వారా ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకునే అధికారం కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు వన్ మ్యాన్ కమిషన్ నియమించింది అన్నారు .వర్గీకరణ చేయడానికి సానుకూలంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గల ప్రభుత్వానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అతి త్వరలో వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ ప్రభుత్వానికి అందించాలని కోరారు త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగ ఉపకులాలకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో సమన్యాయం చేయవలసిందిగా యువరాజు కోరారు.

# తహాశీల్దార్ కార్యాలయంలో స.హ చట్టానికి తూట్లు

## ఫైళ్ళు మాయమైపోతున్న వైనం

**కొత్తపేట డిసెంబర్ 27 (నవభూమివిలేకరి):** కొత్తపేట తహాశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి అధికారులు తూట్లు పొడుస్తున్నారని సమాచార హక్కు చట్టం కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ ఎం. నీలకంఠం ఆరోపించారు.ఆ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం మారినా, అధికారులు మారిపోయినా సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులను మాత్రం మార్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. తహాశీల్దార్ కార్యాలయంకు సంబంధించిన కొంత సమాచారం ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ప్రకారం తాను దరఖాస్తు చేయగా, సిబ్బంది బదిలీలు, ఎన్నికలు వల్ల సమాచారం లభ్యంగా తేదని సాకులు చూపుతూ సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఆయన తెలిపారు. తాను కోరిన సమాచారానికి సంబంధించిన ఫైళ్లు కనిపించకుండా అధికారులే మాయం చేసి ఉండొచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేసారు. దీనిపై కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ కు అప్పీలు చేసామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొత్తపేట తహాశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తహాశీల్దార్ కార్యాలయంలో ఫైళ్ళు లభ్యం కాకపోవడం గురించి కష్టోడియన్ అధికారిపై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.




# గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల – నవభుమి :** గిరిజన ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు.గిరిజనుల ప్రత్యేక సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు.గత గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులు,వాటి పరిష్కార విషయమై ఆయా శాఖల అధికారులతో ఆరా తీశారు.పెండిరగ్‌లో ఉన్న ఫిర్యాదులను వచ్చే గ్రీవెన్స్ నాటికి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వచ్చిన అర్జీలను పరిష్కరించాలని తెలిపారు.గ్రీవెన్స్‌కు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఆయన ఆదేశించారు.గ్రీవెన్స్‌లో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని ముఖ్య ప్రణాళిక అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజా సమస్యలపై 16 మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.జిల్లా అధికారులు ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు.ఫిర్యాదులను సరైన కారణములు చూపకుండా తిరస్కరిస్తున్నారన్నారు.ఆ ఫిర్యాదులు మరల పునరావృతం అవుతున్నాయని తెలిపారు.పునరావృతమైన ఫిర్యాదులను రెండవ స్థాయి అధికారికి పంపబడతాయన్నారు.ఆ అధికారి ఎండార్స్మెంట్ ఇచ్చిన అధికారిసరిగా పనిచేయలేదని తెలిపి వారిపై చర్యలు తీసుకోబడతాయన్నారు.పునరావృతమైన ఫిర్యాదులను రెండవ స్థాయి అధికారి పర్యవేక్షించి పరిష్కరించాలని తెలిపారు.ఫిర్యాదులకు ఎండార్స్మెంట్ ఇచ్చిన తర్వాత సంబంధిత అర్జీ దారునికి ఫోన్ చేయాలన్నారు.అర్జీదారునికి పరిష్కారం పై వివరించి సంతృప్తి పొందే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.లాగిన్‌లో ఉన్న ఫిర్యాదులను 48 గంటలు గడిచినా కూడా కొన్ని శాఖల అధికారులు చూడటం లేదన్నారు.రెవెన్యూ డివిజన్ అధికారులు వారి పరిధిలోని తాహాశీల్దార్లతో మాట్లాడి వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇప్పటివరకు పెండిరగ్‌లో ఉన్న అర్జీల పరిష్కారంపై ఆయన ఆరా తీశారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు తక్షణమే పరిష్కారం చూపాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

**బాపట్ల –నవభుమి :** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులకు అధికారులు తక్షణమే పరిష్కారం చూపాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం నిఘా,పర్యవేక్షణ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది.బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశించారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలన్నారు.కేసుల పరిష్కారంలో ఎలాంటి సమస్యలు రాకుండా కుల ధ్రువీకరణ పత్రాలను తక్షణమే జారీ చేయాలన్నారు.ఎస్సీ,ఎస్టీలకు సమాజంలో సమాన హక్కులు ఉన్నాయన్నారు.పౌరహక్కులు ఉల్లంఘనకు గురికాకుండా చూడడానికి రాజ్యాంగం అనేక చట్టాలను రూపొందించిందన్నారు.పౌర హక్కుల దినోత్సవం ప్రతినెల,ప్రతి మండలంలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది 99 కేసులు నమోదు కాగా,86 కేసులకు ఎఫ్ఐఆర్ నమోదయిందన్నారు.85 కేసులకు చార్జిషీట్ వేయగా,86 కేసులు కోర్టు పరిధిలో ఉన్నాయన్నారు.బాపట్ల డివిజన్ కింద 20 కేసులు పోలీసుల విచారణలో ఉండగా,38 కేసులు చీరాల పరిధిలో,19 కేసులు రేపల్లె డివిజన్ పరిధిలో ఉన్నాయన్నారు.ఈ కేసులకు రూ.45.25 లక్షలు పరిహారం కింద బాధిత కుటుంబాలకు చెల్లించాల్సి ఉందని,ప్రస్తుతం నిధుల కొరత ఉందన్నారు.నిధుల కొరతపై ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ఏడాది గడిచిన పాత కేసులన్నీటిని తదుపరి సమీక్ష సమావేశంలోగా పరిష్కరించాలని అధికారులను ప్రఖర్ జైన్ ఆదేశించారు.కేసుల పరిష్కారంలో పురోగతి సాధించాలన్నారు.నిర్ణయిత గడువులోగా కేసులకు పరిష్కారం చూపాలన్నారు.అధికారులు నిర్లిప్తత ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు.ఎస్సీ,ఎస్టీ కాలనీలకు స్మశాన భూములు కచ్చితంగా చూపించాలన్నారు. భూముల సర్వే జరుగుతుందని,స్మశాన భూమికి స్థలం లేకుంటే ప్రభుత్వం ఆదేశాల మేరకు భూసేకరణ చేస్తామన్నారు.గత సమావేశంలో సభ్యులు ప్రశ్నించిన అంశాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు గైర్హాజరు కారాదన్నారు.ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములలో సదరు లబ్ధిదారులు ఉన్నారా లేదా విచారించి చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆయన ఆదేశించారు.స్మశాన భూములపై నివేదిక ఇవ్వాలని చెప్పారు.స్మశాన భూముల ఆక్రమణలపై నివేదిక ఇవ్వాలని,ఆక్రమణలు తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలలో రూ.రెండు కోట్ల నిధులతో ఇన్వర్టర్లను ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారని వివరించారు.వాటిపై ఇప్పటికే సమగ్ర ప్రణాళికలు రూపొందించి నివేదించినట్లు తెలిపారు.వన్ మ్యాన్ కమిషన్ ఆదేశాల మేరకు ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ ఉద్యోగుల సమగ్ర వివరాలు ఇవ్వాలని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె.రాజాదెబోరా,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.కోటేశ్వరరావు,కమిటీ సభ్యులు కట్ట శ్రీనివాసరావు, తుపాకుల సురేష్,గళ్ళ నాగమణి,పందుగుల ప్రసాద్,ఎన్జీవో ప్రతినిధి షేక్ పఠాన్ మహమ్మద్ ఖాన్,ఆర్డీవోలు,అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏకసభ్య కమిషన్ చైర్మన్ శ్రీ రాజీవ్ రంజాన్ మిశ్రాకి కలిసి వినతి పత్రం అందజేసిన దళితసేన నాయకులు







**దెందులూరు డిసెంబర్ 27 నవభూమి** ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో ఇటీవల భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం యొక్క తీర్పును అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ రాజీవ్ రంజాన్ మిశ్రా ని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మరియు దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు చీలి మోహనరావు దళిత సేన ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికాకొల్లు స్టాలిన్ మరియు లింగపాలెం మండల బీసీ సెల్ అధ్యక్షులు కొప్పుల నాగేందర్ కలిసినారు ఈ సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీల్లోని 59 ఉపకులాల వారికి ఉద్యోగ విద్య అన్ని అంశాలలో సమాన న్యాయం జరిగే విధంగా చూడాలని అందుకు శాస్త్రీయబద్ధంగా ఎస్సీల్లోని 59 ఉప కులాల వారికి సమ న్యాయం జరిగే విధంగా వర్గీకరణ చేపట్టాలని రవి ప్రకాష్ విజ్ఞప్తి చేసి వినతి పత్రాన్ని కమిషన్ చైర్మన్ కి సమర్పించారు

## 31న పింఛన్ల పంపిణీ

**బాపట్ల – నవభుమి :** జనవరి మాసపు పింఛన్లను ఈనెల 31వ తారీఖున పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.మండల స్థాయి అధికారులు,మున్సిపల్ కమిషనర్లు 30వ తారీఖునే నగదును అందుబాటులో ఉంచుకోవాలన్నారు.పింఛన్ పంపిణీదారులు ఈరోజు నుండి వారి గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి పింఛన్ 31వ తారీఖున పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పాలన్నారు.గ్రామాల్లో టామ్ టామ్ల ద్వారా ప్రచారం చేయాలన్నారు.ప్రచారం వల్ల అందరూ అందుబాటులో ఉండే అవకాశం ఉందన్నారు.అదే రోజు 100శాతం పంపిణీ జరిగేలా చూడాలన్నారు.బయోమెట్రిక్ పరికరములను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు,మండల స్థాయి అధికారులు ఇద్దరూ కూడా ఉదయం 5.30 నిమిషాలకు పింఛన్ పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టాలన్నారు.మండల ప్రత్యేక అధికారులు,మండల స్థాయి అధికారుల లాగిన్‌లో ప్రతి అర్ధగంటకు ఒకసారి పింఛన్ పంపిణీకి సంబంధించి పర్యవేక్షించాలన్నారు.సంబంధిత సిబ్బందితో మాట్లాడాలన్నారు.పంపిణీ కానీ పింఛన్‌ను ఆరోజు సాయంత్రంనకు సెర్పు అకౌంట్లో ఉంచాలన్నారు.రిమార్కులు కూడా నమోదు చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,బాపట్ల,చీరాల ఆర్డీవో పి. గ్లోరియా,చంద్రశేఖర్,జిల్లా అధికారులు,వీక్షణ సమావేశం ద్వారా మండల

### ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు ప్రతి ఒక్కరు

# తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

- హెల్మెట్ ఆవశ్యకత గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించేది లేదు
- నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం




**బాపట్ల – నవభుమి :** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రజలకు సూచించారు.బాపట్ల జిల్లాలోని మేదరమెట్ల,అద్దంకి పోలీస్ స్టేషన్లను శుక్రవారం జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.స్టేషన్‌ల పరిసరాలను పరిశీలించి,వివిధ నేరాలలో సీజ్ చెయ్యబడిన వాహనాలను తనిఖీ చేసి వాహనాలను భద్రపరిచే విషయంలో పలు సూచనలు చేశారు.స్టేషన్‌లలో నిర్వహిస్తున్న క్రైమ్ రికార్డులను పరిశీలించి నేర సమాచారాన్ని ఎప్పటికప్పుడు పొందుపరుస్తూ సక్రమంగా రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలలో ఎక్కువగా జరిగే నేరాల గురించి వాటి దర్యాప్తును ఏ విధంగా నిర్వహిస్తున్నారు,అనే విషయాలు పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బందితో వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధులు,శాఖపరంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.శాఖ పరమైన సమస్యలను స్వయంగా తెలపవచ్చునన్నారు.వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కొందరు వ్యక్తులు నిర్లక్ష్యంగా,అతి వేగంగా వాహనాలు నడపడం వలన ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు.రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు మరణాలకు గురవుతున్న వారిలో ఎక్కువ శాతం మంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే ఉంటున్నారన్నారు.దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారు హెల్మెట్ ధరించక పోవడమే అని తెలిపారు.రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు సహజంగా తలకు గాయాలు అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.తలకు గాయాల అవ్వడం వల్లనే ఎక్కువ మంది మరణాలకు గురవుతున్నారన్నారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు తలకు హెల్మెట్ ధరించి ఉన్నట్లయితే రోడ్డు ప్రమాదం సంభవించిన ప్రాణాపాయం నుండి రక్షిస్తుందన్నారు.తద్వారా రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు గాయాలు తగిలిన ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.శాంతి



భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు.పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడం జరిగిందన్నారు.వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనే అవకాశం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడానికి నిర్మానుష్య ప్రాంతాలలో,ముఖ్యమైన ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నా రు.నేరాలను కట్టడి చేసేందుకు ముఖ్యమైన కూడళ్ళు, రహదారులపై సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు.వాటిని ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తూ ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎమ్.డి.మొయిన్,అద్దంకి పట్టణ ఇన్స్పెక్టర్ పి.కృష్ణయ్య,మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నమ్మకమైన సేవలు అందించిన కోస్టాల్ బ్యాంక్

**గుడివాడ–నవభూమి:–** కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, దేశంలోనే మొట్టమొదటి లోకల్ ఏరియా బ్యాంక్, ఈరోజు కు బ్యాంక్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబిలీ ఉత్సవాలను గుడివాడ.. బ్రాంచ్ ఆవరణలో ఘనంగా జరుపుకుంది. సమాజానికి 25 సంవత్సరాల నమ్మకమైన బ్యాంకింగ్ సేవలను అందించిన కోస్టల్ బ్యాంక్ వేడుకలు ఆత్మీయ ఆహ్వానితుల సమక్షంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం కస్టమర్ల, శ్రేయోభిలాషుల మరియు ఉద్యోగుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో ఘనంగా జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకున్న బ్యాంక్ మేనేజర్ వి. ప్రసాద్ స్వాగతోపన్యాసములో మాట్లాడుతూ, 1999లో బ్యాంక్ స్థాపన లక్ష్యాలు, ఇంత వరకు జరిగిన విజయవంతమైన ప్రయాణం మరియు చిన్న ప్రాంతీయ బ్యాంక్ నుండి ప్రస్తుతం ఆర్థికంగా సుస్థిరమైన బ్యాంక్ గా ఎదిగిన క్రమాన్ని వివరించారు. ‘మా ఈ అనంత ప్రయాణములో, ఈ మహత్తరమైన మైలురాయిని వేడుకగా జరుపుకోవడానికి మేము గర్విస్తున్నాము,” అని మేనేజర్ చెప్పారు. “మా కస్టమర్ల విశ్వాసం, ఉద్యోగుల అంకితభావం మరియు సమాజం మద్దతు మాకు మరెన్నో సంవత్సరాలు సేవలందించడానికి (ప్రేరణనిచ్చాయి,” అని ఆయన చెప్పారు. స్థానిక కస్టమర్లకు అనుగుణంగా ప్రత్యేకమైన బ్యాంకింగ్ పరిష్కారాలు, డిజిటల్ మార్పులు మరియు వినూత్న ఉత్పత్తులను అందించడంలో బ్యాంక్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. తదుపరి 5 సంవత్సరాల కోసం బ్యాంక్ యాజమాన్యం రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో 120 శాఖల నెట్వర్క్ విస్తరణ మరియు పొరుగు రాష్ట్రాలకు విస్తరణ ఉంటుందని చెప్పారు. “బ్యాంక్ వినియోగదారులే అతిథులు గా హాజరయ్యారు. వారు కోస్టల్ బ్యాంక్ ప్రయాణాన్ని ప్రశంసించారు. బ్యాంక్ యొక్క సీ.ఆర్.ఆర్ సుమారు 30% వద్ద ఉంది, ఇదే బ్యాంకింగ్ రంగంలోనే అత్యధిక స్థాయిలో ఉంది. ఇంకా బ్యాంక్ యొక్క సుదీర్ఘ పని గంటలు (సాయంత్రం 6 గంటల వరకు) వంటి ప్రత్యేకతలను అందరూ ప్రశంసించారు. అతిథులు గా వచ్చిన వినియోగదారులకు ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమం ముగించారు.



# విద్యుత్ యూజర్ చార్జీలు పేరుతో చంద్ర బాదుడు



**కొత్తపేట డిసెంబర్ 27 (నవభూమి విలేకరి):**ఆరు నెలల ముందు కరెంట్ బిల్లులు పెంచం అని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు యూజర్ చార్జీలు అంటూ కరెంట్ బిల్లులను పెంచటం ఏమిటని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం చేపట్టిన వైఎస్ఆర్సీపీ పోరుబాట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సంపద సృష్టించటం అంటే కరెంట్ చార్జీలు పెంచటమా అని విమర్శించారు.విద్యుత్ యూజర్ చార్జీలు పేరుతో రాష్ట్ర ప్రజలపై చంద్రబాదుడు మళ్ళీ మొదలయ్యిందని ఆయన ఎద్దేవా చేశారు.సామాన్యుడికి అండగా దండగా ఎల్లప్పుడూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని చిర్ల అన్నారు.పోరుబాట కార్యక్రమాన్ని రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి , చిర్ల సోమ సుందర్ రెడ్డి , కళా వెంకట్రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో పాటు బైక్ మీద ర్యాలీగా బయలుదేరి కొత్తపేట సెంటర్ కు చేరుకుని, అక్కడినుండి కొత్తపేట విద్యుత్ కార్యాలయం వరకు నాయకులు,కార్యకర్తలతో పాటు నడుచుకుంటూ ప్రదర్శన నిర్వహించారు.దొంగ హామీలు చంద్రబాబు మాకొద్దు బాబు అని ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కరెంట్ బిల్లు తగ్గించాలని కోరుతూ ఏడిఈ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు .

# విధ్వంసం వద్దు, దమ్ముంటే అభివృద్ధి చేసి చూపించండి

**రావులపాలెం, డిసెంబర్27 (నవభూమి విలేఖరి):** విధ్వంసం వద్దు, దమ్ముంటే అభివృద్ధి చేసి చూపించండని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం కొమరాజులంక గ్రామంలో కూటమి కార్యకర్తలు ధ్వంసం చేసిన పార్కును, శిలాఫలకాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పినిపే విశ్వరూప్ తో కలిసి జగ్గిరెడ్డి పరిశీలించారు. అనంతరం విశ్వరూప్ మాట్లాడుతూ ఇది ప్రజల కోసం నిర్మించిన పార్కు, ప్రజల దీన్ని సద్వినియోగం చేసుకోవాలి, వీలైతే అభివృద్ధికి సహకరించి దాని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు..అనంతరం జగిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తాము చేసిన అభివృద్ధి చూసి ఓర్వ లేక కూటమి ప్రభుత్వం ఇలా శిలాఫలకాలు పార్క ధ్వంసం చేసే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. దమ్ము సత్తా ఉంటే మీ ప్రభుత్వం వచ్చింది మీ నాయకుడి దగ్గరికి వెళ్లి మాకు పోటీగా నిధులు తెప్పించి అభివృద్ధి చేసి చూపించండని అన్నారు..



# కరెంట్ చార్జీల బాదుడుపై నిరసన

## యర్రగొండపాలెంలో భారీ ర్యాలీ నిర్వహించిన వైసీపీ శ్రేణులు





**యర్రగొండపాలెం** నియోజకవర్గం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.మాట్లాడుతూ కరెంట్ చార్జీలు పెంచిన వి తగ్గిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే 15,485.36 కోట్లు భారం ప్రజలపై మోపారని చంద్రబాబు ప్రజలకు మోసం చేశారనిఆయన తెలిపినారు. వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.కరెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చిన్నారు. ఐదు మండలవైసీపీ పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు భారీగా పాలుగోన్నారు

# స్వర్ణాంధ్ర 2047 పోటీలో వ్యాసరచన పోటీల్లో జిల్లా ప్రథమ స్థానం పొందిన గోపన్న పాలెం విద్యార్థి

**దెందులూరు డిసెంబర్ 27 నవభూమి** దెందులూరు మండలం గోపన్న పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నితిన్ చక్రవర్తి స్వర్ణాంధ్ర 20 47 జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో వ్యాసరచన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా మొదటి స్థానం గోపన్న పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నితిన్ మొదటి స్థానం సాధించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ చేతుల మీదుగా గోపన్న పాలెం గోపన్నపాలెం విద్యార్థి నితిన్ చక్రవర్తి జిల్లా స్థాయి ఉత్తమ బహుమతి తీసుకున్న సందర్భంగా విద్యార్థి ని అభినందిస్తున్న మనోహర్ చైర్మన్ ఏనుగు శ్రీనివాసరావు బజారు, గణేష్ . ఏనుగు హేమ సాగర్ పండు మరియు ఉపాధ్యాయ సిబ్బంది






# మోదమ్మ పాదాలకు 10 వేల రూపాయలను విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల డిసెంబర్ 27 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పాదాలకు గ్రామానికి చెందిన భక్తులు 10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన గిన్నేటి రమణమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త కొండలరావు , కుమార్తెలు పుణ్యవతి,సునీత సహాయంతో అమ్మవారి పాదాలకు 10 వేల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కు శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: చిట్టిబాబు




**మామిడికుదురు. డిసెంబర్28. నవభూమి.** . భారతదేశ ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయింది అని అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. మామిడి కుదురు మండలం నగరం గ్రామంలో శుక్రవారం మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు దేశానికి ఆయన అందించిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ. పార్టీ నేతలు పాల్గొన్నారు.

# పాపం పాలకులుదా? శిక్ష ప్రజలకా?

## కరెంట్ చార్జీలు పెంపుపై కరపత్రాలు పంచిన సిపిఎం పార్టీ నాయకులు

**గుడివాడ–నవభూమి:–** ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీలో కరెంటు చార్జీలు పెరిగిందానికి అలాగే స్మార్ట్ మీటర్లకు నిరసనగా ఇంటింటికి కరపత్రాలు పంచటం జరిగింది ప్రజలు చాలామంది మాకు గతంలో వచ్చే బిల్లు కన్నా అదనంగా 40 నుంచి 50 శాతం వచ్చిందని చెబుతా ఉన్నారు. అట్లాగే ఈ స్మార్ట్ మీటర్ తో సామాన్య మధ్యతరగతి ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నామన్నారు. ఈరోజు వార్డులో కరపత్రాలు పంచడం జరిగింది. ఈ స్మార్ట్ మీటర్లు వస్తే ఇంకా ప్రజల మీద విపరీతమైన భారాలు పడతాయని ప్రజలు భయపడతా ఉన్నారు. అలాగే ఈ కూటమి ప్రభుత్వం గతంలో జగనన్న బాదుడే బాదుడు అనే పేరుతో కరెంటు బిల్లులు అన్ని పెంచాడు మేము అధికారంలోకి వస్తే తగ్గిస్తామని చెప్పారు. కానీ అని ప్రజలు ప్రశ్నిస్తా ఉన్నారు. కాబట్టి ఈ ప్రభుత్వం ఎప్పటికైనా కరెంటు బిల్లులు పెరక్కుండా నియంత్రించాలని తీసేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈరోజు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, పట్టణ కమిటీ సభ్యురాలు పి రజిని, ఎల్ సురేంద్ర, యలమర్తి కోటేశ్వరరావు, ఆలూరి విజయకుమార్, కాటం ఆగమనరాజు పాల్గొన్నారు.



# ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ సంతాపం





**అమలాపురం. డిసెంబర్28.( నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సెంటర్ లో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతా,పం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ 10 సంవత్సరాల కాలంలో ఆధార్ ఉపాధి హామీ తెలంగాణ ఏర్పాటు, భారత ఆర్థిక సంస్కరణలో కీలక పాత్ర పోషించారని రాజనీతిజ్ఞుడు, వినయం, జ్ఞానం మూర్తిభవించిన గొప్ప వ్యక్తిని దేశమున్నత వ్యక్తిని కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముషిణి రామకృష్ణ రావు, నిమ్మకాయల ప్రసాద్, పేరి శర్మ, దేవరపల్లి రాజేంద్ర బాబు, సుగ్గు ప్రసాద్, మొల్లేటి వెంకటేశ్వరరావు, పులుసుగంటి ప్రకాష్, అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురంలో వైసీపీ శ్రేణి నిరసన

**అమలాపురం. డిసెంబర్28.( నవభూమి ప్రతినిధి )**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో వైసీపీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీలు పెంపుకు నిరసనగా. శుక్రవారం ధర్నా నిర్వహించారు. తొలుత అమలాపురం సెంటర్ నుంచి అమలాపురం విద్యుత్ సబ్స్టేషన్ వరకు ర్యాలీగా బయలుదేరి. తక్షణమే. పెంచిన చార్జీలను ఉపరించుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారుఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పినిపే విశ్వరూ మాజీ ఎంపీ చింతనురాధ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ పార్టీ శ్రేణులు ఈ నిరసనలో పాల్గొన్నారు విద్యుత్ చార్జీలు పెంచేది లేదు అంటూ ఎన్నికల్లో ప్రజలకు వాగ్దానం చేశారని గుర్తు చేశారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ అధి కారులకి మంత్రి విశ్వ రూప్ ఎంపీ అనురాధ సమర్పించారు ఈ కార్యక్రమంలో అమలా పురం వైఎస్ఆర్సిపి కార్య కర్తలు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం పాలన బాదుడే బాదుడు: మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు

### విద్యుత్ చార్జీలపై ఏఈ కి వినతి పత్రం అందజేసిన వైసిపి నాయకులు






**మాడుగుల డిసెంబర్ 27 నవభూమి** : రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యం లో విద్యుత్ చార్జీలపై ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఇందులో భాగంగా నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ డిప్యూటీ సిఎం బూడి , నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యం లో విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ నిరసన ర్యాలీ నిర్వహించారు.మాడుగుల బస్టాండ్ ఆవరణ నుంచి కరెంట్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి , విద్యుత్ ఏఈ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ముత్యాల నాయుడు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయం లో తాము అధికారం లోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి , చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.ఏదో చేస్తారని ఆశపడిన ప్రజలకు నిరాశే మిగిలింది అని అన్నారు. ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి , సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి వచ్చారని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక 6 నెలల కాలంలో 15,485 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారం నెత్తిన మోపారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం పాలన బాదుడే బాదుడు గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు ఎంపిక

**బాపట్ల – నవభూమి :** మహిళా శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న వివిధ ఉద్యోగాలకు జిల్లా ఎంపిక కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధ్యక్షతన శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఇంటర్వ్యూలు జరిగాయి.వన్ స్టాప్ సెంటర్లో నాలుగు పోస్టులకు,డిసిపియులో రెండు పోస్టులకు, బాలసదన్లో మూడు పోస్టులకు ఇంటర్వ్యూలను జిల్లా స్థాయి కమిటీ నిర్వహించింది.9 పోస్టులకు 90 దరఖాస్తులు రాగా అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులైన జిల్లా ఎస్పీ తుషార్ డూడి,మహిళ శిశు సంక్షేమశాఖ పీడీ ఉమా,డిఎల్ఎస్ఎ గుంటూరు,బార్ కౌన్సిల్ చైర్పర్సన్ గుంటూరు,సిడబ్ల్యూసి గుంటూరు,ప్రకాశం జిల్లాల చైర్మన్లు,వైద్య ఆరోగ్యశాఖ అధికారి,పంచాయతీ అధికారి,ప్రొహిబిషన్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షా రాజీనామా కోరుతూ 30న నిరసనలు

### వామపక్షాల సంయుక్త ప్రకటన



**బాపట్ల –నవభూమి :** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్పై అవమానకరమైన,అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ ఈ నెల 30న నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బాపట్ల జిల్లా వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి.పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో శుక్రవారం వామపక్ష నేతలు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా,నిరసనలు వెల్లువెత్తినా ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను వెనకేసుకురావడం సిగ్గుచేటు అన్నారు.డిసెంబరు 30న జాతీయ నిరసన దినాన్ని పాటించాలని వామపక్షాలు సంయుక్తంగా నిర్ణయించాయని తెలిపారు.హెూం మంత్రిగా అమిత్ షా రాజీనామా చేయాలన్న డిమాండ్ను పిలుపు ఇచ్చినట్లు చెప్పారు.బాపట్ల పట్టణంలోని చీల్ రోడ్డు సెంటర్లో ఉన్న చివకుల శేష శాస్త్రి స్తూపం నుంచి బాపట్ల జమ్ములపాలెం రోడ్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు.అంబేద్కర్పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఖండిరచేందుకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మేకల ప్రసాద్, సిపిఐ రెడ్ స్టార్ జిల్లా నాయకులు భాష,వామపక్ష నాయకులు జేబి శ్రీధర్,సిహెచ్ మజుందర్,కోట నాగరాజురెడ్డి,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల్లో ఎస్సీ కుల జాబితా విడుదల

**మాడుగుల డిసెంబర్ 27 నవభూమి** : మండలం లోని ప్రతి సచివాలయం ,గ్రామ పంచాయతీ ల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్సీ కుల జాబితా ను ప్రచురించినట్లు ఎంపిడిఓ కె.అప్పారావు గురువారం తెలిపారు.ఈ జాబితాను చూసుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31 లోగా స్థానిక విఆర్వో కి తెలియజేయాలని సూచించారు.అభ్యంతరాలు తెలిపిన అనంతరం మండల తహసిల్దార్ , ఆర్.ఐ పరిశీలించి జనవరి 10న తుదిజాబిత విడుదల చేస్తారని తెలిపారు.

